

సీఎం పర్యటనతో నర్సంపేటకు

## ఓరిగింది ఏమి లేదు...

5

బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 07-12-2025 పేజీలు : 12


## జిల్లాలో వేగంగా ధాన్యం కొనుగోళ్లు



వరంగల్, డిసెంబర్ 6 :

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతు న్నాయి. గతేడాది వానాకాలం సీజన్ కంటే ఈ ఏడాది అధికంగా ధాన్యం కొనుగోళ్లు చేశారు. వరి కోతల సమ యంలో మొంథా తుఫాన్ ప్రభావం జిల్లాపై కూడా పడింది. జిల్లాలో కురిసిన వర్షాల వల్ల చాలా గ్రామాల్లో వరి పంట నేల వాలి రైతులకు నష్టం వాటిల్లింది. ఆ తర్వాత కూడా తుఫాన్ ప్రభావం ఉన్నప్పటికీ, వర్షాలు పడ లేదు. కోసిన ధాన్యం ఆరబెట్టడానికి రైతులు ఇబ్బం దులు పడ్డారు. నిర్ణీత తేమ 17 శాతం వచ్చే వరకు రైతులు ధాన్యాన్ని ఆరబోశారు. తేమ శాతం వచ్చినవి వచ్చినట్లే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్‌మిల్లులకు తరలిం చారు. నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయని రైతులు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోంది

- ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు సాకారం అయ్యాయి
- గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం - ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాలి
- ప్రభుత్వంలో లేని వారు ఎలాంటి నిధులు తీసుకురాలేరు. - కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ గడ్ మండలం ఉప్పుగల్, జఫర్ గడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే ఎం చేశాడో మనందరికీ తెలుసు అని.... నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గ అభివ ృద్ధికి 1400 కోట్లు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు.

మిగతా 4లో...

## నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర



8

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): మేడారం సమ్మక్క సారలమ్మ గద్దల పునరుద్ధరణ,జాతర అభివృద్ధి పనులను,నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు.

# వాణి విద్యానికేతన్ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**విద్యార్థుల్లో డిజిటల్ భద్రతపై చైతన్యం పెంపు -- సైబర్ హెల్ప్‌లైన్ '1930' ప్రాముఖ్యతపై వివరణ**




ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 6: డిజిటల్ యుగంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని, రేగొండలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక సైబర్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వు రజిన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రేగొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎస్సై రాజేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక మాధ్యమాల వాడకంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ మోసగాళ్ల పద్ధతులు, ఆన్‌లైన్ గేమింగ్ ప్రమాదాలు, ఫేక్ లింకులు, బ్యాంకింగ్ మోసాలు వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు.రెండవ ఎస్సై సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ"సైబర్ నేరాలు ఎక్కువగా అవగాహన లేకుండా జరిగే పొరపాట్ల వల్లనే జరుగుతాయి. అపరిచితులకు ఓటీపీ, బ్యాంక్ వివరాలు, ఫోన్లో వచ్చిన లింకులు ఎవరితోనూ పంచుకోకూడదు. ఏ మోసం జరిగినా వెంటనే ఫిర్యాదు చేయడం అత్యంత ముఖ్యం" అని చెప్పారు.కార్యక్రమంలో పోలీసు అధికారులు సైబర్ నేరాల బాధితుల కోసం ప్రభుత్వం అందిస్తున్న అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ '1930'గురించి విద్యార్థులకు వివరించారు.- **ఏ సైబర్ నేరం జరిగినా వెంటనే 1930 కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం అందుతుందని,- ముఖ్యంగా ఆన్‌లైన్ మనీ ఫ్రాడ్ జరిగితే త్వరగా ఫిర్యాదు చేస్తేనే డబ్బులు నిలిపివేయడం సాధ్యమని,- ఈ సేవ 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.** విద్యార్థులు ఈ నంబర్‌ను గుర్తుంచుకోవాలని, ఇంట్లో పెద్దలకు కూడా చెప్పాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పలు సందేహాలు అడిగి నిపుణుల నుండి సమాధానాలు పొందారు. సోషల్ మీడియా వాడకం, యూట్యూబ్/ఇన్‌స్టాగ్రామ్‌లో ఎదురయ్యే ప్రమాదాలు, గేమింగ్ అడిక్షన్ వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది.విద్యార్థుల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిన్ కుమార్ మాట్లాడుతూ"సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయి. విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును రక్షించడమే మా లక్ష్యం. పోలీసు శాఖ చేసిన మంచి కార్యక్రమానికి మా పాఠశాల తరపున ధన్యవాదాలు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,పోలీసు సిబ్బంది అరుణ్,నరేష్,ప్రుథ్వి,మహేష్ , పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆదేశాలతో 29 జీపీలకు సర్పంచ్ అభ్యర్థులజాబితా విడుదల చేసిన

**మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి**



నల్లబెల్లి /డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలకు భారత రాష్ట్ర సమితి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలను మండల శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల తుది జాబితాను టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి మీడియాకు విడుదల చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని సారంగపాణి మండల ప్రజలను పార్టీ శ్రేణులను కోరారు. **క్రమ సంఖ్య గ్రామ పంచాయతీ అభ్యర్థి పేరు**1 నల్లబెల్లి నాగెల్లి జ్యోతిః2 కొండాయలపల్లె గోనె పద్మః3 లెంకాల పెల్లి పప్పు కీర్తన 4 నందిగామ ఇస్లావత్ రమేష్ః5 రేలకుంట రసపుత్ర రజితః6 రంగాపురం ఉప్పుల అంజలిః7 ధర్మ రావు పల్లె నల్ల నర్సింహారెడ్డి 8 ముచ్చింపుల తండా మచ్చిక రవిః9 ముచ్చింపుల బోనగని మోహన్ః10 దస్తగిరి పల్లె పులి రమేష్ః11 శనిగరం ఉట్కూరి అశోక్ః12 అర్వాయ పల్లె మాలోతు రామ్ లాల్ః13 రామతీర్థం %వీఎ%. పర్వీన్ః14 ఆర్షన పెల్లి గాజర్ల రాజమల్లుః15 కన్నరావుపేట పల్నాటి మూర్తిః16 బుచ్చిరెడ్డి పల్లె లునావత్ మంజులః17 మూడు చెక్కల సపవాత్ కవితః18 గోవిందాపురం పాడియా రజితః19 మామిళ్ళ వీరయ్య పల్లె యార రేణుకః20 నాగరాజు పల్లె గోనె శ్రీదేవిః21 రుద్రగూడెం మంద సుజాతః22 గుండ్లపాడు చింత అరుణః23 బజ్జు తండా జాటోతు రవిః24 నారక్క పేట దండెం సంపత్ః25 రాంపూర్ పూరం భాస్కర్ః26 మేడ పెల్లి అర్రెం సాంబయ్యః27 గొల్లపల్లి బాదావత్ మంజులః28 ఆసరవెల్లి కెలోతు రాజ్ కుమార్ః29 కొండాపురం గువ్వ తిరుపతమ్మ. లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు బానోతు సారంగపాణి పిలుపునిచ్చారు.

# పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి): గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు-- 2025 నిర్వహణపై సమగ్ర ఏర్పాట్లను జిల్లాలో పరిశీలించేందుకు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ (ఇంచార్జ్) డిఆర్డిఓ రాంరెడ్డి తదితర సంబంధిత శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూడిసెంబర్ 11వ తేదీన జరగనున్న పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, శానిటేషన్, ర్యాంపులు, లైట్లు, టెంట్ల వంటి సౌకర్యాలను సమీక్షించి లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ సిబ్బంది నియామకం, సామగ్రి పంపిణీ, రవాణా, భద్రతా చర్యలపై విభాగాల వారీగా తగు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు మరియు ఎన్నికల నోడల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు



ఏటూర్ నాగారం డిసెంబర్ 6 ప్రజా జ్యోతిః మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత ప్రజాసంఘాల నాయకులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులు హాజరు కావడం జరిగింది. వర్ధంతిని పురస్కరించుకొని వారు మాట్లాడుతూఅణగారిన వర్గాల ఆశ జ్యోతి, భోధి సత్వ,ఆర్థిక వేత్త,గొప్ప మానవతా వాదీ,న్యాయ కోవిధులు,తత్వవేత్త, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, మొదటి న్యాయ శాఖ మంత్రి ,విశ్వ రత్న డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధ%శీ%తి సందరరేగా వారికి ఘన నివాళులుఅర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్. మహిళ నాయకురాలు. దళిత నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య. గంపల శివకుమార్.. కొప్పుల శ్రీనివాస్. చెన్నం ఎల్లయ్య. పోలబోయిన గోపాల్. మహిళ నాయకులు. కట్కూరి రాధిక. గికురి భాగ్య. పాయం అనిత. చిక్కుల మానస. తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి ముస్లిం సోదరులకు అన్ని విధాలుగా ఆదుకుంటా

పర్వతగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి): సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చీదురు శంకర్ ముస్లిం సోదరులకు అమ్మదీయమైన హామీలు( కబ్రిస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం) నిరుపేద కుటుంబాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సారథ్యంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతి ఒక్క పథకాన్ని ముస్లిం, మైనార్టీ సోదరులకు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ ముస్లిం మైనార్టీ పెద్దలు మొహమ్మద్ కుర్షీద్, ఎండి గౌస్ పాష, ఎండి అంకుష్, శంషాద్దీన్, యాకూబ్ పాషా, సలీం, కాజా, పాషా,మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ కే ఓటు వేస్తాం

**రెండు గ్రామాల ప్రజలు తీర్మానం**



ఏటూర్ నాగారం డిసెంబర్ 06 ప్రజా జ్యోతి :ఏటూర్ నాగారం పరిధిలోని ఎక్కల. భూటారం గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలోని ఓటర్లు అంతా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్. గుడ్ల శ్రీలత దేవేందర్. వార్డు సభ్యులకు ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధిని చూసి తమంతా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారా నే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారూ. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర చారి కి ఘన నివాళులర్పించిన పట్టణ విశ్వకర్మ మాజీ అధ్యక్షులు దేవోజు సదానందం

**నర్సంపేట డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** నర్సంపేట 42 శాతం బీసీ రిజర్వేషన్స్ కోసం అమరుడైన ఈశ్వర చారి కి నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ కూడలి వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ తీసి..వారికి ఘన నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ విశ్వకర్మ మాజీ అధ్యక్షులు దేవోజు సదానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుడైనటువంటి విశ్వకర్మ ముద్దు బిడ్డలు శ్రీకాంతాచారి..నర్సంపేట నర్సంపేట విశ్వకర్మ బిడ్డ తొగరు రాజు కుమార్ చారి అని అన్నారు.ఆనాడు శ్రీకాంత్ చారి ఆత్మ బలిదానం తోనే ఆనాటి ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంలో ...ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమం వైపు దేశమంతా చూడడం జరిగింది అని అన్నారు...వారి ఆత్మ బలిదానం తోనే ..ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పునాదులు వేయడం జరిగింది.శ్రీకాంతాచారి ఆత్మ బలిదానం చేసుకొని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినాడు అని అన్నారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విశ్వకర్మ ముద్దుబిడ్డల త్యాగాలు మరవలేనిది.ఆనాడు విశ్వకర్మ ముద్దుబిడ్డల త్యాగాలే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై బాటలుగా మారడం జరిగింది అన్నారు.నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కోసం జరుగుతున్న ఉద్యమానికి మరో విశ్వకర్మ



ముద్దుబిడ్డ సాయి ఈశ్వర చారి తన ప్రాణాన్ని బలి తీసుకొని .. తన ఊపిరి వదిలి బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి ఊపిరి పోయడం జరిగింది..ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ కళ్ళు తెరిచి.. బీసీలకు ఇవ్వవలసిన 42 శాతం రిజర్వేషన్స్ ప్రకటించాలని..లేనియెడల బీసీలమంత ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించినారు..అమరుడైనటువంటి సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషన్ ప్రకటించి.. వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని విధాల ఆదుకొని.. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరినారు.

# ఎన్నికల విధులు చాలా కీలకం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల విధులు చాలా కీలకం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా లింఘాల ఘనపూర్ మండలం బండ్ల గూడెం రైతు వేదికలో పి.ఓ లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించి పలు అంశాల మీద పి.ఓ లకు కలిగిన అవగాహన ను కలెక్టర్ స్వయంగా ప్రశ్నలు అడిగి పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీపోలింగ్ కి ఆస్కారం ఇవ్వకుండా ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు చాలా కీలకమైనదని ప్రతీ అంశం పైన క్షుణ?ంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, అంత సామాగ్రి సరిగా ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం , బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పి.ఓ



డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీ స ు కో వా లి , పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ, సర్పంచ్, ఉపసర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మాస్టర్ ట్రైనర్స్ కోటి, శ్యామ్ మొహన్, రాఘవులు, హరి ప్రసాద్, రాజ శంకర్ పోలింగ్ ముందు రోజు నుండి కౌంటింగ్ వరకు పి.ఓ ల కార్యాచరణ, విధులు, బాధ్యతలు, తీసుకోవలిసిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాజమణి రమేష్

**నల్లబెల్లి/ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామ అభివ ృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకే తమకు ఓటు వేసి గెలిపించాలని రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండారి రాజమణి రమేష్ గ్రామ ప్రజలను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహాయ



సహకారాలతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.రంగాపురం గ్రామ ప్రజల ఆశీస్సులతో, అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తమ గుర్తు బ్యాటుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.**గ్రామ అభివ ృద్ధికి రాజమణి రమేష్ ఇచ్చిన హామీలు** :సర్పంచ్‌గా ఎన్నికైతే తెలంగాణ ప్రజా ప్రభుత్వం (కాంగ్రెస్) అధికారంలో ఉంది కాబట్టి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో గ్రామంలో పేరుకుపోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి క ృషి చేస్తాను.మౌలిక సదుపాయాలు గ్రామంలో సైడ్ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తాను. నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మిస్తాను.ప్రతి ముఖ్యమైన కూడలిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాను. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో రామాలయం గుడి నిర్మాణానికి క ృషి చేస్తాను.విద్యార్థులకు ఆధునాతన విద్య కోసం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తాను.మహిళా సంఘం గ్రూప్ సభ్యురాళ్లందరికీ వడ్డీలేని రుణాలను ఇప్పించే ప్రయత్నం చేస్తాను.మహిళా బిల్డింగ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే నుంచి నిధులు తెప్పిస్తాను.మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేపిస్తాను.ఇల్లు లేని నిరుపేదలందరికీ ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాను.రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి, అర్హత కలిగిన నిరుపేదలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేపిస్తాను.ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలన్నీ రాజకీయాలకతీతంగా, ఎమ్మెల్యే మాధవ రెడ్డి సహకారంతో ప్రతి ఒక్కరికి అందిస్తాను. మన గ్రామానికి స్వర్గ రథం (అంత్యక్రియల వాహనం) ఏర్పాటు చేస్తాము.అభివ ృద్ధి అధికార పార్టీతోనే సాధ్యం. కావున, అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను, మా వార్డు సభ్యుల అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించగలరని రంగాపురం గ్రామ ప్రజలను వేడుకుంటున్నానన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు



**రాయపర్తి డిసెంబర్ 6:** భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజానికి శిల్పి, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలను రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళితరత్న అయిత మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళితరత్న అయిత యాకయ్య, దళిత రత్న అయిత మల్లేష్ విచ్చేసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినఘనంగానివాళులర్పించారూ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధునిక భారతానికి బాటలు వేసిన మహోన్నత నాయకుడని, ఆయన చూపించిన బౌద్ధిక స్ఫూర్తి యువతకు మార్గదర్శకమంటూ పేర్కొన్నారు.సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన హక్కులు సంపాదించిపెట్టడానికి జీవితమంతా పోరాడిన ద ృఢ సంకల్పం అంబేద్కర్‌దేనని, ఆయన రాజ్యాంగ నిర్మాణంలో ప్రదర్శించిన దూరద ృష్టి ప్రపంచానికి ఆదర్శమని ఆమె అన్నారు. విద్య మాత్రమే వ్యక్తిని శక్తివంతం చేసే సాధనమని అంబేద్కర్ విశ్వసించారని, ఆ దిశగా విద్యార్థులు క ృషి చేయాలని ప్రొఫెసర్ జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా సభ్యులు జర్నలిస్ట్ మాచర్ల పరమేష్ మాదిగ జర్నలిస్టుల మండల అధ్యక్షులు గిద్దే ఎల్లయ్య, మెప్మా మెప్మా మండల అధ్యక్షులు సోడపు శ్రీనివాస్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, ఎండి పేరోజ్ ఖాన్, వెటర్నరీ అధికారి చిలుమల్ల క ృష?, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గారె నరేష్, మైస మహేందర్, చెడుపాక నాగేష్, గిద్దే రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

### కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బీఆర్ఎస్ లో చేరిక

**నల్లబెల్లి/ డిసెంబర్ 6( ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ బలపర్చిన మాజీ సర్పంచ్ అభ్యర్థి కక్కెర్ల శోభన్, నీలం సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ బస్వరాజుల భాస్కర్, కక్కెర్ల గోపి. ఊట్కూరి అశోక్. దండు శ్రీనివాస్. పోలేపాక రాజ్ కుమార్. కక్కర్ల బన్నీలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, చెట్టుపెల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోంది

- ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు సాకారం అయ్యాయి
- గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం - ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాలి
- ప్రభుత్వంలో లేని వారు ఎలాంటి నిధులు తీసుకురాలేరు. - కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ గడ్ మండలం ఉప్పుగల్, జఫర్ గడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే ఎం చేశాడో మనందరికీ తెలుసు అని.... నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గ అభివ ృద్ధికి 1400 కోట్లు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నాకు వేరే వ్యాపకాలు ఏమి లేవని ప్రతీ నిత్యం ఏ గ్రామానికి ఎం కావాలి, ఏ మండలానికి ఎం కావాలనే ఆలోచిస్తానని తెలిపారు. గీకుడు, నాకుడు లాంటి అలవాట్లు నాకు లేవని అన్నారు. గ్రామం అభివ ృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివ ృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివ ృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివ ృద్ధిని ద ృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాల్సి వస్తుందని, ఇతర పార్టీల వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివ ృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివ ృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివ ృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేశంలోనే ఎక్కడా లేని అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ ృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**ఉప్పుగల్ గ్రామాన్ని అభివ ృద్ధి చేసే బాధ్యత నాది.....**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొడారి సాంబరాజు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఉప్పుగల్ గ్రామాన్ని అన్ని విధాలా అభివ ృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఉప్పుగల్ గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం, మొదటి నుండి రాజకీయంగా నాకు అండగా ఉంటున్న గ్రామం అని తెలిపారు. ఉప్పుగల్ గ్రామంలో ఇప్పటికే 47 లక్షలతో పలు అభివ ృద్ధి పనులు చేసుకున్నామని, 42 ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్నామని తెలిపారు. రెండవ విడతలో మరో 100ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని అన్నారు. కొడారి సాంబరాజును గెలిపిస్తే మూడు నెలల్లో గ్రామ పంచాయతీ కార్యాలయం, ఆరు నెలల్లో దుర్గమ్మ ఆలయ నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

**జఫర్ గడ్ రూపురేఖలు మారుస్తా.....**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అన్నబోయిన బిక్షపతి గారిని సర్పంచ్ గా గెలిపిస్తే జఫర్ గడ్ మండల కేంద్రం రూపురేఖలు మారుస్తానని అన్నారు. జఫర్ గడ్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మారుస్తానని అలాగే జఫర్ గడ్ నుండి జనగామ కు నేరుగా వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. జఫర్ గడ్ కు రెండో విడతలో 100ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని అన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే జఫర్ గడ్ ఆగం అవుతుందని అందుకే జఫర్ గడ్ లో కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ గా గెలిస్తే మరింత సమన్వయంతో పని చేయగలుగుతామని తెలిపారు. జఫర్ గడ్ లో లక్ష్మి నరసింహ స్వామి ఆలయం అభివ ృద్ధి చెందాలి అంటే, జఫర్ గడ్ రోడ్డు నాలుగు లైన్ల రహదారి కావాలంటే, జఫర్ గడ్ పెద్ద చెరువు రిజర్వాయర్ కావాలంటే, జనగామకు నేరుగా రోడ్డు నిర్మాణం జరగాలంటే, మొత్తంగా జఫర్ గడ్ బాగుపడాలి అంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అన్నబోయిన బిక్షపతి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలాని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల మండలంలో రెండు గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవం

**తరిగొప్పుల డిసెంబర్ 6 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలోని కొత్తతండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా భూక్యా ధనుష్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందరరేగా ధనుష్ నాయక్ మాట్లాడుతూ,"గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. ప్రతి ఇంటి సమస్య తెలుసుకుని అభివ ృద్ధి పనులు వేగంగా పూర్తి



చేస్తాను. యువతతో కలిసి కొత్తతండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం." అని చెప్పారు.

అలాగే మన్సింగ్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కత్తుల కోంరయ్య (కాంగ్రెస్) ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.

కోంరయ్య మాట్లాడుతూ,"ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు. తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన

**బీజేపీ నేత రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణం**

భారత రాజ్యంగా నిర్మాత డాఎం బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా



ఆమహనీయున్ని స్మరించు కుంటూ,పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందరరేగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ%ా% భారత రాజ్యంగా రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని క ృషి చేసిన మహనీయుడు అంబేద్కర్,ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఒకటే అని,కులాల అసమానతలు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,జిల్లా నాయకులు కునమల్లా ప ృథ్వీ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,ప్రధాన కార్యదర్శులు కందికొండశ్రీనివాస్,సూత్రపు సరిత,తాళ్లపెల్లి రాము,ఈర్ల నాగరాజు,అచ్చ దయాకర్,పల్లకొండ శ్రీను,పట్టణ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అభ్యర్థులకు రెబల్ తంటాలు

**ఖానాపూర్/డిసెంబర్ 6: (ప్రజా జ్యోతి):**

ఖానాపూర్ మండలంలోని 21 గ్రామపంచాయతీలలో అధికారులు



నామినేషన్ స్క్రూటీని ప్రక్రియ చేపట్టారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్ పంచాయితీల వద్ద ఆయా సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థుల జాబితా ప్రకటించారు. ఈ క్రమంలో ఎన్నికల బరిలో పలుచోట్ల ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. అందులో ఒకే పార్టీకి సంబంధించిన అభ్యర్థులు బరిలో నిలవడంతో, ఉపసంహరణ కోసం మంతనాలు కొనసాగుతున్నాయి. సర్పంచ్ ఎన్నికలకు పార్టీల ఎన్నికల గుర్తులు లేకపోయినప్పటికీ, మద్దతు, భవిష్యత్తు అవసరాల ద ృష్ట్యా పార్టీల సహకారంతో బరిలో నిలిచేందుకు అభ్యర్థుల మొగ్గు చూపుతున్నారు. వివిధ సమీకరణలు ఏక అభిప్రాయం రాకపోవడంతో కొన్నిచోట్ల అధికార పార్టీకి సంబంధించిన ఇరువురు అభ్యర్థులు ఎన్నికలలో తలపడేందుకు సిద్ధమవుతున్నారు.

## కేజీబీవీలో బాల్యవివాహాలు హింస నిర్మూలనపై అవగాహన సదస్సు

**నల్లబెల్లి/డిసెంబర్ 6( ప్రజాజ్యోతి):**

బాలికలు, మహిళలపై హింస నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణపై నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం ప్రిన్సిపాల్ ఆవుల సునీత అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ కార్యక్రమాన్ని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ అవుట్ రీచ్ పర్సన్ ఎం. శ్వేత, సఖి సెంటర్ కేసు వర్కర్ బి స్వప్న. జెండర్ స్పెషలిస్ట్ మహిళా హాబ్ హర్షిత సంయుక్తంగా నిర్వహించారు.?బాల్య వివాహాలు, మహిళలపై హింస నిర్మూలన.లింగ వివక్షకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలు, రక్షణ వ్యవస్థలు గురించి విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బ ృందం పాల్గొన్నారు.



# సీఎం పర్యటనతో నర్సంపేటకు ఒరిగింది ఏమి లేదు...

## బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది

**నర్సంపేట డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట పట్టణంలోని ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సంపేట మాజీ శాసన సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ద్వారా నర్సంపేట కి ఒరిగింది ఏమీ లేదునర్సంపేటను ఏమి అభివృద్ధి చేశారని విజయోత్సవ సభ పెట్టారు నిన్న ముఖ్యమంత్రి గారి హెలిపాడ్ ల్యాండింగ్ రాజుపేట ఏరియా ఎన్నికల కోడ్ విరుద్ధంగా ఉన్న మేము కంప్లైంట్ చేయలేదుఅడుగడుగున ఎన్నికల నియమావళి ఉల్లంఘించారు. మొదటిసారి ముఖ్యమంత్రి వస్తున్నాడు అని ఎమ్మెల్యే కాంప్రమైజ్ అయినందుకునర్సంపేట రెండేళ్లుగా అభివృద్ధిని ఎండబెట్టినారు....అన్ని వర్గాల ప్రజలకు ఎప్పుడైనా ఏం ప్రకటిస్తారో అని ఆశతో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు కానీ గాడిద గుడ్డు తప్ప ఏమీ రాలేదు కేవలం సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల ప్రచారం కోసమే ముఖ్యమంత్రి స్థాయిలో మొట్టమొదటిసారి దిగజారి వచ్చినటువంటి వ్యక్తి రేవంత్ రెడ్డి సర్పంచ్ ఎన్నికలు వార్డు సభ్యులు ఎన్నికలు ఎన్నికలను ఎదుర్కోనే సత్తా స్థానిక ఎమ్మెల్యే లకు లేదాపార్టీ గుర్తులు ఉంటే తప్పు ప్రత్యక్షంగా ప్రచారం లేని ఎన్నికలు ఎన్నికల కమిషన్ రేవంత్ రెడ్డికి ఏజెంట్ గా పనిచేస్తున్నట్టు ఈ పర్యటన ద్వారా స్పష్టమైంది. .మెడికల్ కాలేజ్ శంకుస్థాపన రెండోసారి చేయడం సిగ్గుచేటు మెడికల్ కాలేజ్, హాస్పిటల్ నేనే పూర్తి చేశానని సభలోఎమ్మెల్యే చెప్పడం విడ్డూరం.మీ అందరికీ తెలుసు నర్సంపేటకు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడే రింగ్ రోడ్డు ప్లాన్ చేసిన ఐదు కోట్ల రూపాయలు ఇచ్చిన టెండర్లు అయిపోయింది మీరే ఆపినారు..నర్సంపేటకు వచ్చింది ఏంటి, ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు అన్నారు నర్సంపేట నియోజకవర్గ రైతులకు సంబంధించిన సబ్సిడీ యంత్రాలు దిక్కులేదువరి , మొక్క జొన్న, పంటలు మన ప్రాంతం లో దాదాపు నష్టపోయాయి...రైతులకు 500 రూపాయల బోనస్ ఖాతాలో పడింది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా చెప్పారు...ఇప్పటికి రాష్ట్రంలో 1269 కోట్లు బాకి ఉన్నారు...ప్రతి పంటకు నీళ్లు ఇచ్చి కరెంటు ఇచ్చి పంటలకు



ఉచిత పెట్టుబడి రైతుబంధు రూపంలో ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసి అదుతెంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసింది కేసీఆర్ గారి ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 11 కిలోమీటర్ల మోకాళ్ళ మీద నడిచినావు కదా పాదయాత్ర రూపంలో ఒక ముఖ్యమంత్రి పదకొండు సార్లు ప్రచారం చేసిండు..ఈ అబద్ధాలు బోగస్ మాటలు ఈ చిల్లర మాటలు ఆపండి మేము కట్టిన మెడికల్ కళాశాలకు రెండోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత నిన్న శంకుస్థాపన చేయించారు రైతుల గురించి మాట్లాడలేదు. భరోసా ఇవ్వలేదు. నిన్నా నేడు యూరియా కష్టాలు తప్పలేదు.సిగ్గుండాలి విజయోత్సవాలు చేయడానికిబోనస్ ఇచ్చాము అన్నారు. గత సీజన్ 1260 కోట్లు బకాయి ఉంది.మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద నిన్న వాక్యాలుచేశారుఇదేరేవంత్‌రెడ్డిమునుగోడు,దుబ్బాక,హుజురాబాద్ ఎన్నికల ప్రచారంలో డిపాజిట్ కూడా రాలేదు. కాంగ్రెస్ కి సభ అంతా చీరెలు మీదనే నడిచింది. రైతు భరోసా ఎగ్గొట్టారు... ఎలక్షన్స్ ఉన్నాయని రైతు బంధు ఇచ్చారు.నిన్నటి సభలో ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పైన స్పష్టమైన హామీ ఎక్కడ కనబడలేదు.తుఫాన్ తో నష్టపోయిన రైతులకు పంట నష్టపు రిహారం పైన రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు..ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్లు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**జయశంకర్ జిల్లా చిట్యాల( ప్రజా జ్యోతి) డిసెంబర్ 6,**
అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగెందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య విచ్చేసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య లు మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్తితో కులాలు నిర్మూలన కావాలని మనుష్యులు అందరు సమానమనే భావనతో విద్య ఏ ఒక్కరి సొత్తు కాదని చాటిచెప్పిన మహనీయుడు, ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందిన గొప్ప న్యాయ కోవిదుడన్నారు రాజ్యాంగంలో ప్రజలకు మహిళలకు అనేక హక్కులను , రిజర్వేషన్లు కల్పించిన దేవుడన్నారు. దేశం కోసం తన కుటుంబాన్ని తన పిల్లలను త్యాగం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. ఆ మహనీయుని ప్రజలు నేటి



యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ పుల్ల ప్రభాకర్ మండల సీనియర్ నాయకులు ధబ్బేట రమేష్ విగ్రహం దాత కట్కూరి నరసయ్య కట్కూరి మొగిలి సరిగోమ్ముల రాజేందర్ రాజు గురుకుంట్ల కిరణ్ గడ్డం కొమురయ్య సదానందం చందర్ తిరుపతి ప్రణీత్ రాజమౌళి కిషన్ శంకర్ స్వామి మొగిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ గుడి వద్ద అన్యమత ప్రచారాన్ని అడ్డుకున్న భక్తులు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 6:**
గణపురం మండల కేంద్రం లో గణపసముద్రం కట్టపై వున్న హనుమాన్ దేవాలయం వద్ద దాదాపు ఆరుగురు అన్యమత ప్రచారం చేస్తున్న క్రిస్టియన్ మత ప్రచారకులను హనుమాన్ భక్తులు అడ్డుకొని



వెళ్లగొట్టారు. దేవాలయ వద్ద ఇలాంటి అన్యమత ప్రచారాలు చేయవద్దని భక్తులు హెచ్చరించారు.

# మోడీ సహకారం తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి

**రాయపర్తి డిసెంబర్ 6 ప్రజా:**
ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాల తోనే గ్రామాల



సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతుంది అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు. ఈ రోజు రాయపర్తి మండలంలో బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆద్వర్యంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థుల విజయం కోరుతూ వివిధ గ్రామాల్లోపర్యటించారు.పెరికేడు గ్రామంలో బిజెపి అభ్యర్థి అబ్బోజు సుధాకర్, కొండూరు గ్రామంలో వడ్లకొండ రవి,గన్నారం గ్రామంలో ఐతా అనూష గారల గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో 72మందిని సర్పంచ్ అభ్యర్థులు గా ,100మందిని వార్డు సభ్యులు గా నామినేషన్ వేయించడం జరిగింది అని తెలిపారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ధీటుగా బీజేపీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తున్నామని, బీజేపీ పోటీ వల్ల ఇరు పార్టీలకు ముచ్చెమటలు పడుతున్నాయి అని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ గారు అవిశ్రాంతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు అని, కేంద్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం డైరెక్ట్ గా గ్రామపంచాయితీల అకౌంట్ లో నిధులు జమ చేస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం పరితపించే పార్టీ బీజేపీ అని,గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి నేడు ఓటు అడిగే హక్కు లేదు అని,గ్రామాపంచాయితీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే బీజేపీ కే ఓటు అడిగే హక్కు ఉంది అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.బీజేపీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి విత్ డ్రా చేసుకోమని కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు రకరకాలుగా ప్రలోభాలకు గురి చేస్తున్నా కూడా బీజేపీ శ్రేణులు ఏమాత్రం ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీ నిబద్ధత కలిగి గ్రామాల సమగ్రాభివృద్ధి కి కట్టుబడి ఉండి ధైర్యంగా పోరాడుతున్నారు అని వారికి అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందజేస్తూ అండగా ఉంటాం అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా నాయకులు వడ్లకొండ రవి,మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్,బీజేవైఎం మండల అధ్యక్షుడు మంచాల సుమన్, రవీందర్ రావు,జక్కుల సందీప్ అబ్బురబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :**
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కే.మల్లికార్జునరావు తో కలిసి ఎన్సిడి కార్యక్రమం , ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై శనివారం గూగుల్ మీట్ ద్వారా సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్సిడి కార్యక్రమం మీద రివ్యూ చేసి రక్తపోటు, మధుమేహం, ప్రధాన క్యాన్సర్ల స్క్రీనింగ్ పురోగతిని పరిశీలించారు. ఎన్ సి డి పోర్టల్‌లో డేటా అప్‌లోడ్, ఫాలోఅప్, రిఫరల్ లింకేజీలను పరిశీలించారు. అర్హులైన ప్రజలందరికీ 100 శాతం స్క్రీనింగ్ చేయాలని ఆదేశించారు. అభా ఐడి క్రియేషన్, ఈ సంజీవని వినియోగం, డిజిటల్ రికార్డుల అప్‌డేట్‌పై సమీక్షించారు. ఫీల్డ్ స్థాయి కార్యకలాపాలు, నివేదికలు సమయానికి పంపేలా దృష్టి పెట్టాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు మందుల నిరంతర లభ్యత ఉండాలని ఆదేశించారు. ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అయిన టి.బి నియంత్రణ, కేసుల గుర్తింపు, నోటిఫికేషన్, చికిత్స అనుసరణపై రివ్యూ చేసి ఎన్ వి బి డి సి పి : మలేరియా, డెంగీ ఎలీతీతుపవన వ్యాధుల నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ సి డి పోర్టల్, హెచ్.ఎం.ఐ.ఎస్ లో రియల్ టైం డేటా సమయానికి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య సూచికల ఇంప్రూవ్‌మెంట్ కోసం సమన్వయంతో, కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ములుగులో మహాదివ్య పడి పూజోత్సవం

- 18 కళాశాలతో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన
- శ్రీశ్రీశ్రీ దేవేశ మిశ్రా గురు స్వామి కొరకమలములచే పడిపూజ
- ములుగు అయ్యప్ప పడిపూజ ఉత్సవ కమిటి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో రామాలయ ప్రాంగణంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు,ఆదిమద్యాంత రహుడు,సహస్ర కోటి సూర్య కాంతి తేజోమయుడు,శబరి గిరినివాసుడు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామికి మహా దివ్యపడి పూజ,నవ విధఅభిషేకాలు, 18 కలశాల మహాపడి పూజోత్సవ కార్యక్రమం ఆదివారం ఆరుద్ర నక్షత్రమందు ఉదయం 10.05 గంటలకు జరుగుతుందని ములుగు అయ్యప్ప భక్త మండలి తెలియజేశారు.ఈ మహాపడిపూజ కార్యక్రమాన్ని నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం ప్రధానఅర్చకులు శ్రీశ్రీశ్రీ దేవేశ మిశ్రా గురుస్వామి కరకమలాల చేత నిర్వహింప బడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో ఆదివారం ఉదయం 7 .05 గంటలకు మాల ధారణ అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన, ఉదయం 10.05 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం, మహా పడిపూజ అనంతరం 12:30 నిమిషాలకు మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ మహా పడి పూజోత్సవ కార్యక్రమం 18వ పడి రుద్రోజు ఆనందాచారి గురుస్వామి కర్తగా వ్యవహరిస్తారని,ములుగు అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడు తుందని ఈ కార్యక్రమానికి మాలధారణ అయ్యప్ప స్వాములు,పుర ప్రజలు, హిందూ బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ అయ్యప్ప స్వామి క ృపకు పాత్రులు కాగలరని అయ్యప్ప భక్త మండలి కోరారు. అయ్యప్ప పడిపూజ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురుస్వామి, ఉపాధ్యక్షుడు శీలమంతుల విఘ్నేశ్వరచారి గురుస్వామి, బోడ కుమారస్వామి,దాసరి రమేష్ స్వామి,ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గురు స్వామి,దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి స్వామి,కోశాధికారి రుద్రోజు ఆనందాచారి గురు స్వామి,ఏరువా పాపిరెడ్డి స్వామి,కార్యదర్శులు రాకేష్ రెడ్డి స్వామి,కొండి రవీందర్ స్వామి,మేకల మహేందర్ స్వామి,కలశాల ఇంచార్జీలు పిట్టల భద్రయ్య గురుస్వామి, కొత్తపల్లి బాబురావు గురు స్వామి,ఆడప రాజు స్వామి, చింటూ స్వామి,కాసర్ల సంతోష్ స్వామి,బానోత్ నితిన్ స్వామి,నగర సంకీర్తన గోరంట్ల శ్రీనివాస్ గురుస్వామి, వెల్దండి కిరణ్ గురుస్వామి, మూడు రాజు స్వామి,ఒల్లెపు శ్రీను స్వామి,మీడియా ఇంచార్జి నేతావత్ సుధాకర్ గురుస్వామి,సంగ రంజిత్ కుమార్ స్వామి,అరవాన్న ప్రసాదం భక్తుల సురేందర్ గురు స్వామి,భిక్ష ఇంచార్జులు రుద్రారపు నరేష్ స్వామి, వైనాల ప్రణయ్ స్వామి, వైనాల క్రాంతి స్వామి,నక్క రవితేజ స్వామి,యాసం శంకరయ్య స్వామి,చిట్యాల మహేష్ స్వామి,మండపాల ఇంచార్జులు కాగితపు చందర్ గురు స్వామి,రేసోజు శ్రీనివాస చారి స్వామి,మియాపూర్ సంపత్ స్వామి,ఎర్రోజు రవీంద్ర చారి స్వామి,బాలాజీ హేమంత్ చారి స్వామి,ప్రచార కార్యదర్శులు కొమురవెల్లి సతీష్ స్వామి,బాణాల రాజ్ కుమార్ స్వామి,ఆవుల ప్రశాంత్ స్వామి,టెంటు, జెండాల ఇంచార్జీలు సంగ క్రాంతి స్వామి,నడికట్టు సుధాకర్ స్వామి,నక్క రవి స్వామి,నక్క కిరణ్ స్వామి, రాంబాబు స్వామి,అశోక్ స్వామి,కుంజ శ్రీను స్వామి, లింగాల శ్రీను గురు స్వామి, కడివెండి వీరాచారి స్వామి తదితరులు వ్యవహరిస్తారు.

# గెలిపించి ఆదరించండి మీ పిల్లలకు ఉచిత విద్య

-గ్రామ పంచాయతీ పరిధి పిల్లలకు అవకాశం కల్పిస్తాం

-పరశురాంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఉడుత సాంబయ్య యాదవ్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 6:** పరశురాంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లలకు ఉచిత విద్యను అందిస్తానని బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉడుత సాంబయ్య యాదవ్ హామీ ఇచ్చారు. శనివారం పరుశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలైన రవి నగర్, జంగుపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తమ శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ పరిధిలోని విద్యార్థులందరికీ కేవలం ప్రయాణ చార్జీలు మాత్రమే తీసుకొని ఉచిత విద్య అందిస్తామని అన్నారు. పేద ప్రజలకు అవసరమైన ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని ఉడుత సాంబయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ సిపిని కలిసిన ములుగు జిల్లా ఎస్పీ,ఓఎస్డీ




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాధ్ కేకన్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను శనివారం వరంగల్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రెండు జిల్లాల మధ్య పోలీసింగ్ సమన్వయం, న్యాయ,శాంతి వ్యవస్థల బలోపేతం,నేరాలు నివారణ చర్యలు,ప్రధాన అపరేషన్ల సమయంలో సమన్వయంతో పనిచేయడం తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతా వంటి అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా వచ్చేనెలలో జరుగు మేడారం జాతర ఏర్పాట్లు పోలిసింగ్ ట్రాఫిక్ నిర్వహణ వంటి కీలక అంశాలపై చర్చించారు. మేడారం జాతర విజయ వంతం అయ్యేలా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఎస్పీ తెలిపారు.సైబర్ నేరాలు అన్నివర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, కమ్యూనిటీ పోలీసింగ్, టెక్నాలజీ ఆధారిత దర్యాప్తు పద్ధతులు, దమావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి విషయాలపై చర్చ జరిగింది. ములుగు జిల్లాపోలీస్ విభాగం చేపడుతున్న ప్రజా హిత కార్యక్రమాలు,చురుకైన పోలీసింగ్ ను కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు. ప్రజాభద్రత,నేర నియంత్రణ సమర్థవంతమైన పోలీస్ సేవల కోసం ఇరు జిల్లాల మధ్య పరస్పర సహకారం ఉండాలని అభిప్రాయపడ్డారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు మాదిగ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాం బాబు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివ ృద్ధి చెందాలని, రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారుఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్,అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాబాఖాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాగర్,ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మరాఠి రవీందర్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొచ్చుసమ్మయ్య కాకి రవిపాల్,గోవు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు గెలిపిస్తే గాంధీనగర్ గ్రామ సేవకుడిగా పని చేస్తా

**గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏంజెపల్లి శ్రీనివాస్**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 6:** గాంధీనగర్ గ్రామ ప్రజలు తను గెలిపిస్తే గ్రామ సేవకుడిగా పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఇంజపెల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివ ృద్ధి కోసం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తో మాట్లాడి గ్రామంలోని సిసి రోడ్లు ,కమ్యూనిటీ హాల్, బస్టాండ్ తదితర అభివ ృద్ధి పనులను చేస్తానని.. గ్రామ ప్రజలు ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామ సేవకుడిగా పని చేస్తానని అన్నారు. సర్పంచ్ ఎన్నికలకు మరో మూడు రోజుల సమయం ఉండటంతో గ్రామంలో ప్రచారాన్ని జోరు పెంచారు. కాంగ్రెస్ కార్యకర్తల, గ్రామస్తులు కత్తెర గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు

# నూతన వస్త్ర పల పుష్ప అలంకరణలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన గోపాలరావు

**రాయపర్తి డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లారాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మందపురి సతీష్ తమ్ముడు మందపురి రమేష్ కూతురు చైత్ర, అర్వాల నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించినరాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు.రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఆశ్రఫ్ పాషా, చందు సతీష్, ప్రశాంత్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

**ఏకగ్రీవ గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# విద్యార్థినిలకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించిన ఎస్ఐ రమేష్

**సైబర్ సురక్షిత తెలంగాణను నిర్మిద్దాం - ఎస్ఐ రమేష్**



**పలిమెల డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకేన గ్రామం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో "ఫ్రాడ్ క ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున మండల ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. మండలంలోని పంకెన గ్రామంలో "ఫ్రాడ్ క ఫుల్ స్టాప్" కార్యక్రమంలో ఆరు వారాల సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం లో మొదటి వారంలోని "సైబర్ సారధి" లో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మండల ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థినులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించడం తో పాటు విద్యార్థినులచే నేను నా వ్యక్తిగత సమాచారాన్ని అజాగ్రత్తగా ఇతరులతో పంచుకోనని, ఆన్ లైన్లో తెలియని లింకులు నొక్కడం లేదా అనుమానాస్పద ఫోన్ కాల్ లకు స్పందించనని, ధ్రువీకరణ లేకుండా ఆన్ లైన్ లో ఎవరికి డబ్బు బదిలీ చేయనని, సైబర్ స్మార్ట్ గా ఉండి సైబర్ అవగాహనను పంచి, సైబర్ సురక్షిత తెలంగాణను నిర్మిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, తక్షణమే ఫిర్యాదు చేస్తే పొందే ప్రయోజనం (%ూాా%), రోజుకు ఎంత కాల్స్ అందుతున్నాయి, రోజుకు ఎంత మొత్తం నష్టం జరుగుతోంది, %ూా×% చాట్‌బాట్, %ూా×% ఏజెంట్ ఉపయోగించి రిపోర్టింగ్ సమయాన్ని ఎంత వరకు తగ్గించవచ్చు అను పలు అంశాలపై విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినులు, సివిల్ మరియు టీజీఎస్పి పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**రాయపర్తి లో పి ఓ లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**




**రాయపర్తి: 6 డిసెంబర్ 2025.**
రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం రాయపర్తి మండల కేంద్రాములోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల్లో వేర్వేరుగా పిఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల పోలింగ్ పక్కద్బందీగా నిర్వహణకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడతలో గల మూడు మండలాలైన వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి లలో ఈనెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ కు సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అనేక దశల్లో అధికారులు పనిచేసిన క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర ప్రిసైడింగ్ అధికారులదేనని చెప్పారు. కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు ప్రిసైడింగ్ అధికారులు తప్పకుండా సమయానికి హాజరై సంబంధిత గ్రామపంచాయతీకి సంబంధించిన స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలన్నారు. వారికి కేటాయించిన ఎన్నికల సామాగ్రిని సక్రమంగా తనిఖీ చేసి బ్యాలెట్ పేపర్లలో తమ ప్రిసైడింగ్ స్టేషన్ కు సంబంధించిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్, ఉపసర్పంచ్ ఎన్నిక ధ్రువపత్రాల జారీ వంటి కార్యక్రమాలు అన్ని స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రిసైటింగ్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిని గుర్తించడం, అభ్యర్థుల వివరాలను ప్రదర్శించడం, పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయడం, పూర్తిగా ప్రిసైడింగ్ అధికారుల బాధ్యతేనని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జడ్పీ సీఈఓ రామిరెడ్డి,ఆర్డీఓ సుమా,మండల ప్రత్యేక అధికారి రవి శంకర్, ఎంపీడీవోలు కిషన్, శంకర్ నాయక్ తాహసిల్దారులు శ్రీనివాస్, వెంకట్ స్వామి పిఓలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ ఉద్యోగుల సౌలభ్యం కోసం పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ కేంద్రం ఏర్పాటు

**ఎంపీడీవో జే శుభనివాస్**



**నల్లబెల్లి/ డిసెంబర్ 6( ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో, నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ జె. శుభనివాస్ శనివారం తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ రంగాల్లో ఇతర ప్రాంతాల్లో విధులను నిర్వర్తిస్తున్న మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సౌలభ్యం కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ?అధికారులు ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో ఈ సందర్భంగా కోరారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 6**
భూపాలపల్లి మండలం, నేరేడుపల్లి గ్రామ వాస్తవ్యులు, 10 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి జక్కుల దేవేందర్ శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మూగ రాజు, మాజీ ఎంపీటీసీ వేముల రాజేందర్, మాజీ సర్పంచ్ దానవేన రమేష్,సీనియర్ నాయకులు డా. పబ్బ దామోదర్, బండి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల వివరాలను సమర్పించాలి


**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లాలో చిత్తడి నేలల వివరాలను క్షేత్ర స్థాయిలో కమిటీ పర్యటించి సమర్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్ లో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలసి జిల్లా వెట్ ల్యాండ్(చిత్తడి నేలల)కమిటీ సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం సూచనలమేరకు ములుగు జిల్లాలో చిత్తడి నేలలు,దాని ప్రాముఖ్యత చిత్తడి నేలల నోటిఫికేషన్ ఆవశ్యకత గురించి వివరించారు. కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి చిత్తడి నేలల డేటాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్,డిఆర్డీఓ శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్ సంపత్,జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్,డిఐఓ అప్పల నాయుడు,డిపిఓ శ్రీధర్,జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, సంబంధితఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాడి పెళ్లి రాజును భారీ మెజార్టీతో గెలిపించండి

రాయపర్తి డిసెంబర్ 6 ప్రజాజ్యోతి



టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాడి పెళ్లి రాజన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం బారి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాడిపెల్లి రాజు రాయపర్తి మండలం మైలారం' గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాడిపెల్లి రాజు గుర్తు కత్తెర గుర్తు కు మరియు వార్డ్ మెంబెర్ లకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి అని 6, 7, 8, వార్డుల్లో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వార్డ్ ల నుండి పోటీచేసిన అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కళాకారుల సంఘం మండల కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, డిసెంబర్ 6, (ప్రజాజ్యోతి)



రఘునాథపల్లి మండలం ఒగ్గు కళాకారుల సంఘం కమిటీని ఎన్నుకున్నారు. కోడూరు గ్రామంలో జరిగిన సమావేశం లో అధ్యక్షులుగా కోడూరు గ్రామానికి చెందిన గొరిగె రాములు, బాణజీపేట గ్రామం కు చెందిన ఉపాధ్యక్షులు గొరిగె బీరయ్య, గౌరవ అధ్యక్షులుగా కల్లెపల్లి యాదగిరి, కోశాధికారిగా కొడె యాకయ్య, ప్రచార కార్యదర్శి గొరిగె పవన్ కళ్యాణ్, సంయుక్త కార్యదర్శిగా గొరిగె ఉపేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

## హోంగార్డు కుమార్‌కు జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రం

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు గౌరవ సూచకంగా పురస్కారం**



ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 6

63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విధి నిర్వర్తనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రేగొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన హోంగార్డు కుమార్‌కు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రశంసాపత్రం అందజేశారు. కోర్టు ప్రాసెస్ డ్యూటీ లో ఆయన చూపిన క్రమశిక్షణ,బాధ్యత, సేవాభావం పోలీసు శాఖను మెప్పించింది. రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కుమార్, తనకు అప్పగించిన కోర్టు సంబంధిత పనులను సమయపాలనతో, ఖచ్చితత్వంతో పూర్తి చేస్తూ విభాగంలో గుర్తింపును పొందారు. ఈ కృషిని గుర్తించిన జిల్లా పోలీసు యంత్రాంగం, ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేకంగా ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, "హోంగార్డ్స్ సేవలు పోలీస్ వ్యవస్థకు ఎంతో కీలకం. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించే కుమార్ లాంటి సిబ్బంది వల్లే పోలీసింగ్ మరింత బలోపేతం అవుతోంది" అని అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, హోంగార్డ్ ఆర్ ఐ పూర్ణ, వెల్ఫేర్ ఆర్ ఐ కాసిరం నాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రశంసాపత్రం అందుకున్న కుమార్‌ను సి ఐ కరుణాకర్ రావు, ఎస్సైలు రాజేష్, సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి,హోంగార్డ్స్ శ్రీశైలం, శ్రీను శుభాకాంక్షలు తెలిపారు.

# నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి

**మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

మేడారం సమ్మక్క సారలమ్మ గద్దల పునరుద్ధరణ,జాతర అభివృద్ధి పనులను,నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల వద్ద పునరుద్ధరణ అభివృద్ధి పనులను,దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, ప్రధాన ద్వారానికి సంబంధించిన భారీ రాతి స్తంభాలను వాటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర,క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిర్ణీత గడువు లోపు పనులను పూర్తి చేయాలని,అవసరం అయితే అదనపు సిబ్బందిని, యంత్రాలను ఉపయోగించి పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. జాతర సమయంలో కోట్లాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకోవడం కోసం వస్తూ ఉంటారని,దర్శనానికి పంపే సమయంలో క్యూ లైన్స్ అతి ముఖ్యమని,క్యూలైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు

మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో రహదారుల నిర్మాణం పనులలో వేగం పెంచాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన గడువు లోపు అన్నిపనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు,గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది

**గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి..**

**గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాలి**

**డబ్బులు, మద్యానికి ఆశపడవద్దు... గ్రామాన్ని ఆగం చేసుకోవద్దు.**

**గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి : ఎమ్మెల్యే నాగరాజు**



వర్ధన్నపేట డిసెంబర్ 6, ప్రజాజ్యోతి

వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం, కాశగూడెం, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమూద్ అయూబ్ వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**- రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉత్సాహంగా స్వయం పరిపాలన దినోత్సవం**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి):**
నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు టీచర్లుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించినారు. హెడ్ మాస్టర్ గా ఆర్ నిత్యశ్రీ, ఎంఈఓ గా కాజల్ చౌహాన్, ఏ ఏ పి సి చైర్ పర్సన్ గా సురక్షిత లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఏపిసి చైర్పర్సన్ కవిత హాజరైనారు. మంచి ప్రదర్శన చేసిన విద్యార్థులకు అతిథి కవిత , పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు అశోక్ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మహిత, ద్వితీయ బహుమతి ఐశ్వర్య, తృతీయ బహుమతి నందిక లు గెలుచుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి కవిత మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించడం ద్వారా ప్రతిరోజు ఉపాధ్యాయులు తమకు విద్యను బోధించడానికి ఎంత కష్టపడుతున్నారో అర్థం అవుతుందని భావిభారత పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు





ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని చదువుకోవాలని తద్వారా సమాజానికి ఉపయోగపడే భావిభారత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. వీరాచారి, సిహెచ్.ప్రవీణ్ కుమార్, టి. సునీల్ కుమార్, టి. జ్యోతి, మాధవి, ఉషారాణి మరియు ఉపాధ్యాయులుగా నటించిన విద్యార్థులలో రిషిత, ఈశ్వరి, శివాని చౌహాన్, సరస్వతి, లక్ష్మి సహస్ర, మనస్విని, అక్షిత్ తేజ్, అఖిల, హిందు, శ్రీహిత, అశ్రీత, జోసెఫ్కర్, రుహీన, ప్రసన్న, చందన్ చౌహాన్ మన్విత్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలోనే అభివృద్ధి సంక్షేమం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (డిసెంబర్ 06)**
ప్రజాపాలనలోనే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం మండలంలోని రంగాపురం, ఇస్సిపేట, ములుకలపల్లి, పిడిసిల్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామాల్లో నాయకులు పాత, కొత్త తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రెండేళ్లలో నియోజకవర్గంలోని అన్ని



గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పనులను చేయనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించిన కోలేపాక బిక్షపతి



**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 6**
బిఆర్ఎస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక బిక్షపతి ఇద్దరి కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ మానవీయతకు, పార్టీ కార్యకర్తల పట్ల తన బాధ్యతాభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. మొదటగా, రేగొండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పత్తి బుచ్చిరెడ్డి తల్లి అనారోగ్యంతో పరకాలలోని ఉమాదేవి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిక్షపతి గురువారం వెంటనే ఆసుపత్రికి చేరుకొని ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. కుటుంబ సభ్యులను ధైర్యపరుస్తూ, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న వైద్యుడిని కలిసి, రోగికి మరింత మెరుగైన చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు.తరువాత, రేగొండ మండలానికి చెందిన మంతెన సురేష్ కూతురు జ్వరంతో వరంగల్ యం జి ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన నేపథ్యంలో బిక్షపతి అక్కడికి వెళ్లి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడమే కాకుండా, చికిత్స కోసం రూ.3,000 ఆర్థిక సహాయం అందించారు. బాలికకు వెంటనే అన్ని వైద్య సదుపాయాలు అందించాలంటూ చికిత్స చేస్తున్న వైద్యులకు సూచించారు.ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలవడం నేతల ప్రధాన బాధ్యత అని బిక్షపతి పేర్కొన్నారు. సాధ్యమైనంత సహాయం అందిస్తూ, ప్రజలకు చేరువగా ఉండడమే తమ లక్ష్యమని తెలిపారు.కోలేపాక బిక్షపతి చేసిన ఈ పరామర్శలకు స్థానిక ప్రజలు స్పందిస్తూ అభినందనలు తెలియజేశారు.

# అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన బార్ అసోసియేషన్..

**వరంగల్ సిటీ, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి):**




భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని శనివారం వరంగల్ బార్ అంబేద్కర్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుసా సుధీర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వలుస సుధీర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు, హక్కుల కొరకు తన జీవితాన్ని అంకితం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అల్లం నాగరాజు, శామంతుల శ్రీనివాస్, ఆనంద్ మోహన్, జైపాల్, ఇజ్జగిరి సురేష్, రేవూరి శశిరేఖ, రాచర్ల సురేష్, గునిగంటి శ్రీనివాస్, ఓరుగంటి కోటేశ్వర్, బొమ్మ నాగరాజు, పోషిని రవీందర్, పత్రి మురళి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం దేవాలయం పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎస్పీ

- భారీ రద్దీ దృష్ట్యా భద్రతా చర్యలు
- ఎంట్రీ ఎగ్జిట్ మార్గాల నిర్మాణ పనుల పురోగతి పర్యవేక్షణ.
- జాతర సమయంలో పోలీస్ అత్యవసర సేవలకు అనుకూలంగా సూచనలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో నిర్మాణం జరుగుతున్న దేవాలయ పునర్నిర్మాణ పనులను ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ముందుగా ఎస్పీ సమ్మక్క సారలమ్మల దర్శనం చేసుకున్నారు. అనంతరం పునర్నిర్మాణ పనుల పురోగతిని వివరంగా పరిశీలించారు మేడారం జాతర సమయంలో భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాలయ ఆవరణలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలను పోలీసింగ్ అవసరాలు అత్యవసర సేవల సమన్వయం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు.పనుల నాణ్యత నిర్మాణవేగం భద్రతా ప్రమాణాలు అన్నింటిని అడిగిన ఎస్పీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూచించారు. మేడారం జాతర సమయంలో పోలీసులు చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలకు అనుగుణంగా సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పీ రవీందర్,పస్ర సిఐ దయాకర్,సిసిఎస్ సిఐ బండారి కుమార్,సిఐ శ్రీనివాస్,ఇతర ఎస్సైలు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో మూడు జిల్లాల న్యాయ సమీక్ష సమావేశం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు జస్టిస్ ఈవి.వేణు గోపాల్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**




ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల న్యాయ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి ఈవి.వేణు గోపాల్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలలో పెండింగ్ లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులు,ఇతర కేసులకు సంబంధించిన అంశాలు,న్యాయ పరిపాలన విషయాలను చర్చించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు,మహా బూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ,ఇతర న్యాయ మూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 6**
గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి 69వ వర్ధంతి వేడుకలు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు యువత విద్యార్థులతో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ రాజ్యాంగం రాసి భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా తీసుకునే విధంగా రాశారని గుర్తు చేస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు రేపాక రాజేందర్ మార్కెటింగ్ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ బొట్లపాటి నాగేశ్వరరావు సాధన్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరు మూల ఎల్ల స్వామి మండల నాయకులు దూడపాక దుర్గయ్య చిలువేరు ఉదయాకర్ దూడపాక పున్నం మూల రఘు దూడపాక అఖిల్ ఆరు మూల ప్రభాకర్ జన్న ప్రశాంత్ తిరుపతి ఉపాధ్యాయులు భరత్ కుమార్ విద్యార్థు పాల్గొన్నారు.

# మోతపోతుల లావణ్య శంకర్ గౌడ్ కు బిసి సంఘాల మద్దతూ



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 6**
గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మోటపోతుల లావణ్య శివశంకర్ గౌడ్ ను గెలిపించలని బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్యాధికార పార్టీ నాయకులు గట్ల రాజన్న, ములుగు జిల్లా బీసీ జాక్ ప్రెసిడెంట్ ముంజల బిక్షపతి గౌడ్,విద్యావేధిక రాష్ట్ర నాయకులు రాదండి దేవేందర్ పేర్కొన్నారు. గణపురం మండల కేంద్రంలో శనివారం ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి మోటపోతుల లావణ్య శంకర్ గౌడ్ బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర కులాల ఓటర్లందరూ నీతి నిజాయితీకి కట్టుబడి లావణ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందని చెప్పారు ఎక్కడ బీసీ అభ్యర్థులు ఉన్న బీసీలందరూ ఏకమై అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ప్రజల కోసం పాటుపడుతున్న గ్రామ మాభివృద్ధికి పాటుపడే లావణ్య శివశంకర్ గౌడ్ ను గెలిపిస్తే ఎంతో బాగుంటుందని అన్నారు. బీసీ బిడ్డగా ఆదరించి గ్రామస్తులందరూ గెలిపించాలని లావణ్య శంకర్ గౌడ్ కత్తర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో గణపురం గౌడ సంఘం అధ్యక్షుడు మార్క మొగిలి గౌడ్ కుమార్ గౌడ్, మాదాసు రవి గౌడ్, తిరుపతి, రాధాకృష్ణ, గణేష్, కిరణ్, హరీష్, ప్రశాంత్,రాము, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గల్లీ అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06,(ప్రజా జ్యోతి):**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 31వ డివిజన్ హంటర్ రోడ్ ప్రాంతంలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రతి వాడా ప్రతి గల్లీ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని, గతంలో ఎన్నడూ పలకరించని ప్రాంతాలకూ ఇప్పుడు నిత్యం పనులు అందుతున్నాయని పేర్కొన్నారు.దాదాపు ?40 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు, ప్రజల సహకారంతో మరింత వేగంగా పూర్తవుతాయని తెలిపారు. అభివృద్ధిని ప్రతిరోజూ దినచర్యగా భావించి ముందుకు సాగుతున్నామని నాయిని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు, పాల్గొన్నారు.

## నివాళులర్పించిన సోదా రామకృష్ణ

**పరకాల, డిసెంబర్ 06,(ప్రజా జ్యోతి):**
పరకాల నవ తెలంగాణ రిపోర్టర్ కోగిల చంద్రమౌళి తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రోజు వారి సొంత గ్రామమైన పెద్ద కోడెపాక గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వారితోపాటు పరకాల జర్నలిస్టులు లంకేశ్వరపు ఐలయ్య, బుర్ర తిరుపతి, బొట్ల ప్రవీణ్, గూడెల్లి నాగేంద్ర, నాయకులు బొచ్చు జెమిని, ఎడ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దు

**స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**సిఐ వెంకటేశ్వర్లు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)**



స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికా వద్దని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహాదేవ పూర్ సిఐ. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 17న నిర్వహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు ల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని బెగులూరు గ్రామంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ యుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఎన్నికల సమయములో వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, సోషల్ మీడియా లపై రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అదే విధంగా వాట్సాప్ గ్రూప్స్ లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ల పై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్ రెండవ ఎస్సై సాయి శశాంక్, సివిల్ పోలీస్, సిఆర్పిఎఫ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జీ

**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హైకోర్టు జడ్జీ ఈవి వేణుగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ,ఉమాశంకర్,అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.ఆలయ మండపంలో వారిని ఈఓ బిల్లా శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు.ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు.వారి వెంట ములుగు,భూపాలపల్లి జిల్లా జడ్జీలు సూర్య చంద్రకళ, రమేష్ బాబు,సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జోత్స్న,దిలీప్ నాయక్, వెంకటాపూర్ మండల తహశీల్దార్ గిరిబాబు,సిఐ సురేష్,ఎస్సై చల్ల రాజు,ఈఓ బిల్లా శ్రీనివాస్,బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది,పోలీస్, రెవెన్యూ,దేవాదాయ,పురా వస్తు,టూరిజం శాఖల సిబ్బంది,టూరిస్ట్ పోలీసులు తదితరులు ఉన్నారు.

# గణపురంలో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 6**



గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కటుకూరి రాధిక శ్రీనివాస్ లను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని నాయకులు కార్యకర్తలు కోరారు. అనంతరం రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తానని ప్రజలకు సర్పంచ్ బాధ్యతను వహిస్తానని ప్రజలు తమ అమూల్యమైన ఓటును తన బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

# డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు, కుడా చైర్మన్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06,(ప్రజాజ్యోతి): డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కలిసి డీసీసీ భవన్‌లో మరియు అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఆయన చూపిన సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలు దేశ అభివృద్ధికి పునాది అని సభలో ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉంది

**ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకవెళ్ళాలి**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి**

**మండల స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి**



పరకాల, డిసెంబర్ 06,(ప్రజా జ్యోతి): శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన పరకాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు మరియు పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యమత్యంతో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. పరకాల మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల జాబితాను తెలిపారు. పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని, గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు.





# మెదక్‌లో సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు



హసన్‌పర్తి,డిసెంబర్-06(ప్రజాజ్యోతి): సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు ఈ నెల 7 నుంచి 9 వరకు మెదక్ పట్టణంలో నిర్వహించనున్నట్లు హసన్‌పర్తి మండల కన్వీనర్ పుల్ల అశోక్ తెలిపారు. మహాసభల ప్రారంభ రోజున భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని, ఆ సభలో జాతీయ స్థాయి నాయకులు పాల్గొననున్నారని వివరించారు. కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. శనివారం హసన్‌పర్తి మండల కేంద్రంలో పుల్ల అశోక్, గబ్బేటి సతీష్, లింగయ్య, రాజయ్య, మల్లేశం, ఏడుకొండలు, కుమారస్వామి కలిసి మహాసభల ప్రకటన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుల్ల అశోక్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో జరిగే బహిరంగ సభకు ప్రధాన వక్తలుగా సిఐటియు ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సిఐటియు అఖిల భారత అధ్యక్షులు కె. హేమలత, జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. మహాసభలను అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ప్రారంభిస్తారని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గంపై ఉచ్చు బిగించేందుకు నాలుగు శ్రమ చట్టాలను అమలు చేస్తోందని విమర్శించారు. యాజమాన్యాలు, కార్పొరేట్ల లాభాల కోసం కార్మిక హక్కులను తొక్కుతున్న పరిస్థితుల్లో ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు శ్రమ చట్టాలను అమలు చేయకుండా తిరస్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సతీష్, పరశాములు, లింగయ్య, ఏడుకొండలు, రాజయ్య, మల్లేశం, ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల ఆవేదనతో యువకుడి బలి

**పరకాల పట్టణంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ**



పరకాల, డిసెంబర్ 06,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంపు ప్రకటించినప్పటికీ, అమలు చేయకపోవడంతో ఆవేదనకు గురైన సాయి ఈశ్వర చారి అనే విశ్వకర్మ సమాజానికి చెందిన సాయి ఈశ్వర చారి మరణవార్త విశ్వకర్మ, స్వర్ణకార సమాజాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శనివారం రోజు పరకాల పట్టణంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీకి విశ్వకర్మలు, స్వర్ణకారులు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. యువత నుండి వృద్ధుల వరకు అందరూ ర్యాలీలో పాల్గొని, సాయి ఈశ్వర చారికి నివాళు లు అర్పించారు.రద్దీగా మారిన పరకాల ప్రధాన చౌరస్తాలో ర్యాలీ ముగింపుతో మౌనం పాటించి శ్రద్ధాంజలులు ఘనంగా నిర్వహించారు. రిజర్వేషన్ అమలు కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.సాయి ఈశ్వర చారి కుటుంబానికి సంఘీభావం తెలియజేస్తూ పలువురు నేతలు, సంఘ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన సోదా

పరకాల, డిసెంబర్ 06, (ప్రజా జ్యోతి):



పరకాల పట్టణ కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుబడిన మహానేత, పోరాటమే జీవితంగా మార్చుకున్న త్యాగశీలి, భారతరత్న డా,, బాబాసాహెబ్ భీం రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో పరకాల మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోవింద్ సురేష్, మాదారం పిఏసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, బొచ్చు జెమిని, మునిగంటి విష్ణువర్ధన్, పసుల శ్రీనివాస్, ఇంగిలి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.


## కొత్తపల్లి గ్రామపంచాయతీ ఏకగ్రీవం



హసన్‌పర్తి,డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): హసన్‌పర్తి మండలం కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి సహా మొత్తం పంచాయతీ ఏకగ్రీవంగా ఏర్పాటు కావడంతో గ్రామంలో ఆనందం నెలకొంది. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ధడ్రి సాంబయ్య సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గ్రామంలోని ఆరు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఇదే సందర్భంలో ఉపసర్పంచ్ పదవి కూడా ఏకగ్రీవంగా ఖరారైంది. కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన కొండాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్

**-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**చిగురుమామిడి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):** మండలంలోని కొండాపూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం రాజయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం తోడేటి శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కొంతమంది నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, గ్రామ శాఖ అధ్యక్షుడిగా తనకు కనీస గుర్తింపు లేకుండా చేశారని, దీంతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా ఒక కొత్త ఆశయంతో ముందుకు వస్తున్న యువకుడు కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థి మార్క రాజ్ కుమార్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మంత్రి పొన్నం ప్రభాకర్ కు అప్పగిస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు. తోడేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**డిఎస్పీ నాగేంద్రచారి**



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసుల ఫ్లాగ్ మార్చ్‌జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం ఇల్లంతకుంట మండలంలో మరియు కందికట్కూరు.గ్రామంలోఫ్లాగ్‌మార్చ్‌నునిర్వహించారు.పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరైతమఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారంవారిపైకేసులునమోదుచేసిచర్యలుతీసుకోవడంజరుగుతుందనితెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ లు అశోక్, ఉపేంద్ర చారి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ ఘన నివాళులు



**రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గంలో సాగాలనే పిలుపునిచ్చారు. "జై భీమ్" నినాదాలతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి కళాధర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, జూపాక రామచందర్, ఏఐటీసీ నాయకులు మొండయ్య, కనకయ్య, బీఎస్పీ నాయకులు జనగామ రవికుమార్, శంకర్ దయాల్, గట్టయ్య, పోలు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. బి.పుష్పలత**




**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ డిసెంబర్ 21న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి. బి.పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ శ్రీ.డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల ఇన్చార్జి కార్యదర్శి శ్రీ. పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ శ్రీ.అజయ్ కుమార్ జాదవ్, డీఎస్పీ నాగేంద్రచారి, మేజిస్ట్రేట్లు, ప్రవీణ్, సృజన, జ్యోతిర్మయి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

**మనువాదుల చెర నుంచి**

**రాజ్యాంగాన్ని రక్షించుకుందాం-చుంచు రాజేందర్**



**హసన్‌పర్తి,డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ శిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని దేవన్నపేటలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ దేశానికి బౌద్ధ ధర్మమే శరణ్యమని, కులవ్యవస్థను కుకటి వెళ్ళతోనే పాతాళానికి తోసేయాలన్నారు. మనువాదుల చెరలో పడుతున్న రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్త్రీ హక్కుల కోసం మంత్రి పదవిని కూడా త్యజించిన మహానీయుడని, అంటరానితనం నిర్మూలనకు జీవితంతా పోరాడినవారని ఆయన స్ఫురణ చేశారు. దేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల హక్కులను రాజ్యాంగం ద్వారా స్థాపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ పరమపదించిన రోజు మూలవాసుల అంధకార దినమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హసన్‌పర్తి పిఏసిఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, వర్ధన్నపేట ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక బాస్కర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, న్యాయవాది బచ్చలికూర సారంగపాణి, బిజెపి సీనియర్ నాయకులు చుంచు ఎల్లయ్య, రజక సంఘం నాయకులు పోలేపల్లి సదానందం, డిబిఎఫ్ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి

**సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణ**

**మూర్తిఎల్లారెడ్డిపేటడిసెంబర్6(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేటమండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ కు శనివారం రోజు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాచర్ల తిమ్మాపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణ?మూర్తి శర్మ పూలమాలలు వేసి వారికి నివాళి అర్పించి మంచి రాజ్యాంగ నిర్మాతని నేటికీ 70 సంవత్సరాలు దాటిన రాజ్యాంగంలోని ప్రతి అంశానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయిచిన్న రాష్ట్రాలకు అభివృద్ధికి అనుకూలమని సోషలిస్టు భావాలు కలిగి తన రాజ్యాంగం నేటికి ఎంతో ప్రజలకు ఉపయోగపడుతుందని వారి ని కొనియాడారు.

# విజయం దిశగా దూసుకెళ్తున్న చిందం మహేష్

**రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పన్నూరు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చిందం మహేశ్ విజయం దిశగా ప్రచారంలో వేగం పెంచారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరించడంతో పాటు, అభివృద్ధి పట్ల తన ప్రణాళికలను వివరించారు. ముఖ్యంగా సింగరేణి పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన సెంటినరీ కాలనీలో సింగరేణి కార్మికులు, అధికారులు మాత్రమే కాకుండా అసంఘటిత కార్మికుల నుండి కూడా ఆయనకు పూర్తి మద్దతు లభిస్తున్నట్లు తెలుస్తోంది. పల్లె ప్రజలకు అవసరాలేంటో, సమస్యలేమిటో తెలిసిన నాయకుడిగా చిందం మహేశ్‌ను స్థానికుల మన్ననలు పొందుతున్నారు. పన్నూరు గ్రామ అభివృద్ధితో పాటు, శుద్ధి జలాలు, డ్రైనేజీ, సెంటినరీ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి ఇవన్నీ ముఖ్య లక్ష్యాలుగా తీసుకొని చిందం మహేష్ ప్రచార బృందాలతో కలిసి ముందుకెళ్తున్నారు. అసంఘటిత కార్మిక కుటుంబాల సమస్యలు స్వయంగా తెలుసుకున్న మహేశ్, వారి జీవన ప్రమాణాల పెంపుకే ప్రధాన ప్రాధాన్యం కల్పిస్తానని హామీ ఇస్తున్నారు.